కర్నూలు I నంద్యాల
వార్త
8 డిసెంబర్ , 2023 శుక్రవారం పేజీలు 4

## ప్రజాసంక్షేమమే వైసీపీ ప్రభుత్వ లక్ష్యం..

**నంద్యాల క్రైం, డిసెంబరు 7, ప్రభాతవార్త:** బడుగు బలహీనవర్గాల ప్రజల సంక్షేమం కోసం జగనన్న ప్రభుత్వం లక్ష్యంగా ముందుకు సాగుతుందని ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం గడప గడపకు మనప్రభుత్వంలో ఆవార్డు ఇంచార్జీ గోపాల్‌రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్‌బాషతో కలిసి విస్తృతంగా పర్యటించారు. గడప గడపకు వెళ్తు ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలను కర పత్రాల ద్వారా లబ్దిదారులకు వివరించారు. నియోజకవర్గంలో ఎక్కడికి వెళ్లినా ప్రజలు ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలుపుతున్నారన్నారు. జగనన్న పథకాలు నిత్యం కొనసాగాలంటే మరోసారి వచ్చే ఎన్నికల్లో జగనన్నను ముఖ్యమంత్రిని చేయాలని పిలుపునిచ్చారు. ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలు వందకు వందశాతం అమలు చేశారని తెలిపారు. రాష్ట్రంలోని వైసీపీ ప్రభుత్వ ప్రగతి అభివృద్ధి చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు ఆరోపణలు, విమర్శలకు దిగారని విమర్శించారు. ప్రజలు విమర్శలను తిప్పికొట్టాలన్నారు. నంద్యాల నియోజకవర్గంలో మహామ్మరీ కరోనా సమయంలో ఒక్క టిడిపి నాయకుడు కూడ ప్రజల సమస్యలను పట్టించుకోకుండా ఇళ్ళకే పరిమితం అయ్యారని ఆరోపించారు. ఎన్నికష్టాలు వచ్చినా ప్రజల మంచి ఆరోగ్యం కోసం అహోర్నిశలు కష్టపడ్డామన్నారు. ప్రతిరోజు పట్టణం, నియోజకవర్గాల్లో తిరిగి ప్రజానీకాన్ని కాపాడుకున్నామన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మాబున్నిసా, రాష్ట్ర బెస్తసంఘం డైరెక్టరు చంద్రశేఖర్, మూడవ పట్టణ అధ్యక్షులు జాకీర్ వుశేన్, కౌన్సిలరు కలాం బాషా, షాదిక్‌బాష, మజీద్, కో-అప్షన్ సభ్యులు సలాముల్లా, పదకండ్ల సుబ్రమణ్యం,



వైసీపీ నాయకులు కుమ్మరి రాముడు, డా.ఎన్ఎండి రఫీ, వార్డు నాయకులు కైప రామకృష్ణారెడ్డి, తిరుపాల్‌రెడ్డి, నాగేశ్వర్‌రెడ్డి, గంగుల జనార్ధన్‌రెడ్డి, అహమ్మద్ ఉశేన్, రవి అచారి, అనిల్ అమృత్‌రాజు, సోమశేఖర్‌రెడ్డి, లక్ష్మీనారాయణ, గన్నీకరీమ్, సందీఫ్, ఫరూక్, మున్సిపల్ సిబ్బంది, రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.

## జనరంజక పాలన అందిస్తున్న.. ముఖ్యమంత్రి జగన్

**నంద్యాల,డిసెంబరు 7, ప్రభాతవార్త ప్రతినిధిః**

రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి జనరంజక పాలన అందిస్తున్నారని పాణ్యం ఎమె ్మల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి అన్నారు. గురువారం ఓర్వకల్లు మండలం కేతవరం గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈసందర ్భంగా ఎమ్మెల్యే ప్రతి గడపకు వెళ్లి రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి చేసు ్తన్న జనరంజక పాలన, అవినీతి రహిత పాలన గురించి ప్రజలకు వివరిస్తు వారి సమస్యలు అడిగి తెలుసుకొని వెంటనే వాటిని పరిష్కరించాలని సంబంధిత అధికారులను అదేశించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ గోవర్ధన్, ఎంపీపీ తిప్పన్న, జడ్పీటిసి రంగనాథ్‌గౌడ్, మార్కెట్‌యార్డు చైర్మన్ మీదివేముల ప్రభాకర్‌రెడ్డి, ఓర్వకల్లు మండల జేసిఎస్ కన్వీనర్ లోటర్ బాష, ఇంకా పలువురు గ్రామస్థులు, మండల వైసీపీ నాయకులు, కార్యకర్తలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# మినుము రైతుల కష్టాన్ని దోచుకొంటున్న.. దళారులు..!

- కమీషన్‌ల కక్కుర్తి కోసం కర్షకుడికి కన్నీటి కష్టాలు
- క్వింటా రూ.11వేలు ఉంటే రూ.9,500లకే కొనుగోలు
- నిద్రపోతున్న రైతు భరోసా కేంద్రాల ఉద్యోగులు
- మినుము రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంలో విఫలమైన ప్రభుత్వం
- ఆత్మకూరు ప్రాంతంలో కనిపించని కొనుగోలు కేంద్రాలు

**కర్షకుని కష్టాని దోచుకునేందుకు దళారుల దందా నేటికి కొనసాగుతునే ఉంది. ఎండ, వాన అనక భూమిని నమ్ముకొని భూమిలో పండే పంటతోనే జీవనం సాగించే రైతన్నకు అడుగడుగున కన్నీటి కష్టాలే మిగులుతున్నాయి. కనీసం పడించిన పంటకు సరైన గిట్టుబాటు ధర లేకపోవడంతో ఆత్మకూరు ప్రాంతంలో దళారుల రాజ్యం రోజు రోజుకు మితి మిరిపోతుందని చెప్పవచ్చు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే వ్యాపారులను లాడ్జింగ్‌లకే పరిమితం చేసి మన ప్రాంతంలో ఉండే కొందరు దళారులు మినుము రైతుల నుంచి దోపిడి వ్యాపారంను కొనసాగిస్తున్నారని కొందరు రైతులు వాపోతున్నారు.**



**ఆత్మకూరు డిసెంబర్7,ప్రభాతవార్త:** క్వింట మార్కెట్‌లో రూ.11వేల నుంచి రూ.12వేలు ఉంటే ప్రస్తుతం దళారుల వ్యవస్థ తుపాకు వర్షానికి రంగు మారాయని చెబుతూ రూ.9,500ల నుంచి రూ.10వేల లోపు కొనుగోలు చేస్తున్నారు. మరో వైపు రైతు రాజ్యం అనే మన రాష్ట్రంలో రైతన్నల కోసం పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కలి ్పస్తూ కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తామని చెప్పిన మాటలు గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల వరకు రైతు భరోసా కేంద్రాలలో ఈ వ్యాపారం కనుమరుగైందని చెప్పవచ్చు. గ్రామీణ ప్రాంతాలలో ఏ రైతు ఏ పంట వేశారనే వివరాలు సేకరించిన వ్యవసాయశాఖ అధికారులు, రైతు భరోసా కేంద్రాలలో కొనుగోలు కేంద్రాలు ఎందుకు రైతులకు చూపించలేక పోతున్నారనే విషయం రైతులకు అర్థం కావడం లేదు. ప్రస్తుతం జిరో వ్యాపారంగా కొనసాగిస్తున్న మినుములు కొనుగోలు వ్యాపారంలో దళారుల దందా ఊపందుకుందని చెప్పవచ్చు. కర్షకుని కష్టానికి కన్నీళ్లే మిగిలిస్తున్నారని చెప్పవచ్చు. ఆత్మకూరు మండలంలో ప్రస్తుతం మినుము పండించిన గ్రామీణ ప్రాంతాలు కురుకుంద, వడ్లరామాపురం, వెంకటాపురం, క్రిష్ణాపురం, నల్లకాల్వ, బాపణంతాపురం, కరివేన, ముష్టపల్లితో పాటు కొత్తపల్లి మండలంలో నందికుంట, బావాపురం, గువ్వలకుంట్ల, లింగాపురం, శివపురం, కొత్తపల్లి, పలు గ్రామీణ ప్రాంతాలలో మినుము పంట సాగు అత్యదికంగా రైతులు చేపట్టారు. అయితే వ్యాపారులు రైతన్నలను మోసం చేస్తూ దళారుల రాజ్యం ఎద్దేచగా కొనసాగిస్తున్నారు. రైతులకు ప్రతి సంవత్సరం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుభరోసా కేంద్రాల ద్వారా అధికారుల సమక్షంలో వ్యాపారాలు కొనసాగించాల్సి ఉంది. అచరణ గొప్పదే అయితే ఫలితం సూన్యంగా మారిందని చెప్పవచ్చు. మినుము రైతుల నుంచి దళారుల దోపిడిని అరికట్టేవిదంగా అధికారులు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని పలువురు రైతులు డిమాండ్ చేస్తున్నారు.

## సంగమేశ్వరం గర్భాలయంలో క్యూలైన్లు ఏర్పాట్లు



**కొత్తపల్లి, డిశంబర్7;ప్రభాతవార్త :** సప్తనదుల సంగమేశ్వరం గర్భాలయంలో భక్తులకు ఏ ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు పూర్తి చేశామని ఆలయ పురోహితులు తెలకపల్లి రఘు రామశర్మ తెలిపారు. గురువారం గర్భాల యంలో భక్తులకు తాగునీటి ట్యాంకులు, క్యూలైన్లు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వ హించారు. ఆయన మాట్లాడుతూ గర్భాల యంలో పూర్తిగా నీటిఊట తగ్గిపోయిందని ఇంజన్ ల సహ యంతో గర్భాలయంలోని నీరుని తోడేశా మన్నారు. ఆలయ అవరణంలో బురద శుభ్రం చేశామని దర్శనం కోసం వచ్చే భక్తులకు ఏ ఇబ్బందులు కలగకుండా పూర్తి ఏర్పాట్లు చేశామన్నారు.

## పోలీస్ అఫీసర్ల అసోసియేషన్‌తో ఎస్పీ సమావేశం...

**నంద్యాల క్రైం, డిసెంబరు 7, ప్రభాతవార్తః** జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి మొదటి సారిగా నంద్యాల జిల్లాలోని పోలీస్ అఫీసర్ల అసోసియేషన్ మెంబర్లతో గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈసంద ర ్భంగా ఉమ్మడి జిల్లాలుగా ఉన్నప్పుడు ఎన్నికైన సభ్యులు మరియు పోలీస్ అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా ఏర ్పడినప్పటి నుండి జిల్లాకు వేరు వేరుగా పోలీస్ అఫీసర్ల కమిటీ ఏర్పాటు కాలేదని తెలిపారు. నంద్యాల జిల్లాలోని పోలీస్ వారి తరుపున అసోసియేషన్ కమిటీనీ ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. జిల్లాలోని పోలీస్ సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈసందర్భంగా పోలీస్‌శాఖ అసోసియేషన్ మెంబర్లు అభ్యర్థనలు ఎస్పీకి తెలిపారు. నంద్యాల జిల్లా యందు పనిచేస్తున్న పోలీస్‌సిబ్బందికి రావాల్సిన టిఏ బిల్లు, ఆరోగ్యభద్రత స్కీమ్‌లు ఏర్పాటు చేయాలని కోరారు. జిల్లాకేంద్రంలో పోలీస్‌డిపార్టుమెంటు స్టోర్‌ను ఏర్పాటు చేయాలని సీనియార్టీ లిస్టు విడుదల చేయాలని కోరారు. ఎస్పీతో పాటు ఎఆర్ఎస్పీ చంద్రబాబు, ఎస్బీ డిఎస్పీ సంతోష్, ఎఆర్ డిఎస్పీ రంగముని, ఏఎఒ నిజాముద్దీన్, ఖాదర్‌వలి, ఎస్ఐ, లక్ష్మణ్, శేఖర్, సత్యం, స్వామినాయక్, నాగరాజు, పాండురంగ స్వామి, సుబ్బరాయుడులు పాల్గొన్నారు.



## సెర్ఫ్-ఉన్నతి పథకంను.. సద్వినియోగం చేసుకోండి

: ఆటో రిక్షా పంపిణీ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎన్.మౌర్య



**కర్నూలు, డిసెంబరు 07, ప్రభాతవార్త :** సెర్ఫ్-ఉన్నతి మహిళ శక్తి ఆటో రిక్షా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య పేర్కొన్నారు. గురువారం స్థానిక కలెక్టరేట్ నందు ఎస్సీ మహిళలకు సెర్ప్ ఉన్నతి మహిళా శక్తి ఆటో రిక్షా పంపిణీ కార్యక్రమాన్ని జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య జెండా ఊపి ప్రారంభించారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ షెడ్యూల్డ్ కులాలు, తెగలకు చెందిన మహిళలు తమకు ఆసక్తి ఉన్న వృత్తులలో రాణించిందేకు ఉన్నతి పథకం చక్కగా ఉపయోగపడుతుందని మహిళలు డ్రైవింగ్ లో ఎలాంటి భయం అంధోళన లేకుండా పురుషులతో సమానంగా రాణించాలని, మగవారికి సైతం కష్టంగా అనిపించే ఆటో డ్రైవర్ వృత్తిని ఎంచుకొని ఆత్మ స్థైర్యంతో ముందుకు సాగాలని అన్నారు. ఎస్సీ/ఎస్టీ మహిళల ఉపాధి అవకాశాలు మెరుగుపరిచేందుకు ఈ పథకం కింద వడ్డీ లేని ఋణాలు ఇస్తున్నామని, ఋణాలను తీసుకున్న వారు వాయిదా పద్ధతిలో చెల్లించాల్సి ఉంటుందని, ఈ పథకం కింద ఉన్నతి మహిళ శక్తి ఆటో రిక్షా పేరుతో ప్రబుత్వం ప్రతిష్టాత్మకంగా సరికొత్త కార్యక్రమాన్ని అమలు చేస్తోందని అన్నారు. గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ వైఎస్సార్ క్రాంతి పథకం మరియు డి.ఆర్.డి.ఏ, కర్నూలు వారి అధ్వర్యంలో పేద ఎస్సీ మహిళలకు ఉన్నతి (వడ్డీ లేని ఋణం) పథకం ద్వార ఆసక్తి కలిగి డ్రైవింగ్ లైసెన్స్ పొందిన మహిళలకు మొదటి విడత కింద 11 మందికి బజాజ్ ఆటోలు (9 యూనిట్లు) మరియు అప్పి ఆటోలు (2 యూనిట్లకు) పూర్తి ధరలో 90 శాతం మొత్తాన్ని ఋణంగా మంజూరు చేశారు.. 10 శాతం వాటా ధనం మహిళలు చెల్లించడం జరిగిందన్నారు. ఋణాల మొత్తం 29,40,555/- (ఇరవై తొమ్మిది లక్షల నలభై వేల ఐదు వందల యాభై ఐదు రూపాయలు) మంజూరు చేసి ఆటోలు పంపిణీ చే యడం జరిగిందన్నారు. మహిళలు తీసుకున్న ఋణాలు సక్రమంగా 48 కంతులలో చెల్లించాలని మహిళలకు సూచించారు. తదనంతరం చెక్కు కార్యక్రమం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పథక సంచాలకులు డి.ఆర్.డీ.ఏ-వైకెపి యన్.సలీం బాషా, ఎపిడి శ్రీధర్ రావు, డిపియం (లైవ్లిహూడ్స్) నర్సమ్మ, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు సీత బాయి, జిల్లా సమాఖ్య కోశాధికారి మాధవి, జిల్లా ఉన్నతి కోఆర్డినేటర్ కాశీశ్వరుడు సంబంధిత ఏరియా కోఆర్డినేటర్లు, ఎపియం లు, ఉన్నతి మహిళా శక్తి ఆటో డ్రైవర్లు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## కొడుకును హత్య చేసిన.. కసాయి తండ్రి..!

- భార్య,భర్తల ఘర్షణలో కుమారుడిపై దాడి
- అక్కడికక్కడే కుమారుడు మృతి
- కేసు నమోదు చేసిన పోలీసులు





**తండ్రి అంటే కొడుక్కి ఓ అండ.. ఓ రక్షణ ఎక్కడైనా తండ్రి తన కుమారుడిని తన ప్రాణాలను అప్పగించి మరీ కాపాడుతాడు. అయితే ఇక్కడ మాత్రం ఓ తండ్రి కసాయిగా మారాడు. ఏకంగా భార్య,భర్తల ఘర్షణలో భార్యపై కోపంతో కుమారుడిపై విచక్షణా రహితంగాదాడి చేసి హత్య చేశాడు. చివరికి కటకటాల పాలయ్యాడు.**

**మంత్రాలయం,డిసెంబర్ 7,ప్రభాతవార్త:** సి.బెళగల్ మండలం రంగాపురం గ్రామానికి చెందిన అంజినయ్య, నాగేశ్వరమ్మల కుమారుడు శివతో మంత్రాలయం మండలం బూదూరు గ్రామానికి చెందిన నరసప్ప,మరియమ్మల కుమార్తె లతమ్మతో గత ఐదు సంవత ్సరాల క్రితంపెద్దల సమక్ష ంలో వివాహం జరిపించారు. వీరికి ఇద్దరు కుమారులు,ఓ కుమార్తె సంతానంగా ఉన్నారు. ప్రస్తుతం ఉపాధి నిమిత్తం తెలంగాణ రాష్ట్రం,రంగారెడ్డి జిల్లా,మహేశ్వరంలో ఉన్నారు. అయితే శివ పనులకు సరిగా వెళ్ళకుండా భార్య,పిల్లలను పట్టించుకోకుండా ప్రతినిత్యం మద్యం సేవించడం,భార్య,పిల్లలను వేధించడం,పిల్లలపై దాడిచేయడం,మరో మహిళతో అక్రమ సంబంధం పెట్టుకొని జాలా ్సగా తిరిగేవాడు. బుధవారం రాత్రి భార్య,భర్తలు గొడవ చేసుకున్నారు. అయితే భార్యపై కోపంతో తన కుమారుడైన సంజు(3)పై విచక్షణా రహితంగా దాడిచేయడంతో బాలుడు అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న మహేశ్వరం పోలీసులు నిందితునిపై కేసు నమోదు చేశారు. గత సుమారు రెండు సం.ల క్రితం ఈ ఇద్దరి భార్య,భర్తల గొడవలో భార్య మంత్రాలయం పోలిస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. అయితే ఇప్పటినుండి సక్రమంగా ఉంటానంటూ పెద్దలకు చెప్పి శివ తనభార్యను తీసుకెళ్ళాడు. బాలుడి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. ఇలాంటి వారిని ప్రభుత్వం కఠినంగా శిక్షించాలని ప్రజలు కోరుతున్నారు.

## జిల్లా రిజిస్ట్రార్‌కు.. బీటీ నాయుడు మందలింపు

: ప్రజాసేవలో ఉన్నామని మరిచిపోవద్దని చురక
: డాక్యుమెంట్ రైటర్ల పెన్‌డౌన్‌కు మద్దతు తెల్పిన టీడీపీ



**కర్నూలు, డిసెంబర్ 7, ప్రభాతవార్త :** కర్నూలు జిల్లా రిజిస్ట్రార్‌ను ఎమ్మెల్సీ బీటీ నాయుడు పద్ధతి మార్చుకోవాలంటూ హెచ్చరించారు. ప్రజల కోసం పనిచేస్తున్నామని మర్చిపోకూడదని హితవు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం రిజిస్ట్రేషన్ ప్రక్రియలో నూతనంగా అమలు చేస్తున్న ప్రైమ్ 2.0 విధానాన్ని ఉపసంహరించుకోవాలని డాక్యుమెంట్ రైటర్లు పెన్‌డౌన్ కార్యక్రమం నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఆ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ మద్దతు తెలిపింది. ఆ నేపథ్యంలో కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ బీటీ నాయుడు, మాజీ శాసనసభ్యురాలు గౌరు చరిత, ఇతర నాయకులు గురువారం డాక్యుమెంట్ రైటర్ల పెన్డౌన్ కార్యక్రమానికి మద్దతు తెలిపారు. ఆ క్రమంలో టిడిపి నాయకులు సదరు ప్రైమ్ 2.0 విధానాన్ని ప్రబుత్వం ఉపసంహ రించుకునేలా పోరాడుదాం అన్నారు. రానున్న ఎన్నికల్లో టిడిపి ప్రభుత్వం వస్తుందని, అప్పుడు ఈ కార్డు 2.0 విధానాన్ని ఎత్తివేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం టిడిపి నాయకులు దస్తావేజు లేఖరులతో కలిసి జిల్లా రిజిస్ట్రార్‌కు వినతి పత్రం ఇచ్చేందుకు వెళ్లారు. అక్కడ జిల్లా రిజిస్ట్రార్ ప్రవర్తన వివాదాస్పదమైంది. ఒక ఎమ్మెల్సీకి ఇవ్వవలసిన కనీసం మర్యాద (ప్రోటోకాల్) కూడా ఇవ్వకుండా ఆయన చాలా నిర్లక్ష్యంగా వ్యవహరించారు. అంతేగాక దస్తావేజులేఖరులు చేస్తున్న నిరసన కార్య క్రమంపై చాలా అనాసక్తిగా మాట్లాడారు. "ఏం చేసినా లాభము లేదు, మీరు అలవాటు చేసుకోవాల్సిందే" అంటూ నిర్లక్ష్యంగా మాట్లాడారు. దీంతో బీటి నాయుడు సమస్య పట్ల సానుకూలంగా మాట్లాడాలని సూచించారు. అయితే తనకు మర్యాద ఇవ్వలేదని జిల్లా రిజిస్ట్రార్ బి.టి నాయుడుపై అసంతృప్తి ప్రదర్శించారు. దీంతో నాయుడు జిల్లా రిజిస్ట్రార్ పట్ల అసహనం వ్యక్తం చేశారు. జిల్లా అధికారిగా ఉంటూ ఎమ్మెల్సీకి ఇవ్వవలసిన కనీస మర్యాద కూడా ఇవ్వకపోవడమే కాక, ఎదురు మమ్మల్ని మర్యాద ఇవ్వాలంటావా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి వ్యవహారాలు సరికాదంటూ హెచ్చరించారు. అధికారులు ఏ ప్రభుత్వంలో పనిచేసినా ప్రజల కోసమే పని చేస్తున్నామని మరచిపోకూడదని హితవు చెప్పారు. ప్రస్తుత పెన్‌డౌన్ కార్యక్రమం చేపడుతున్న డాక్యుమెంట్ రైటర్స్ సమస్యను జిల్లా రిజిస్ట్రార్‌గా నీవు తీర్చలేవు అని అందరికీ తెలుసు. ప్రభుత్వానికి నివేదించాలని వినతిపత్రం ఇస్తున్నామన్నారు. ఇందులో అధికార దర్పం చూపించి డాక్యుమెంట్ రైటర్లను, వారికి అండగా వచ్చిన ప్రతిపక్ష నాయకులను తక్కువ చేసి మాట్లాడటం సరికాదని ఆయన మందలించారు. ఈ వ్యవహారంలో జిల్లా రిజిస్ట్రార్ వ్యవహరించిన తీరు వివాదాస్పదంగా ఉందని అక్కడ ఉన్నవారు చెబుతున్నారు. మొత్తానికి ప్రబుత్వం తాజాగా అమలు చేస్తున్న కార్డు 2.0 విధానం విషయంలో ఇప్పటికే అసంతృప్తితో ఉన్న డాక్యుమెంట్ రైటర్లు జిల్లా రిజిస్ట్రార్ వ్యవహార శైలితో మరింత అసంతృప్తికి లోనయ్యారు. ఇది రాష్ట్ర ప్రబుత్వానికి డాక్యుమెంట్ రైటర్లకు మధ్య మరింత దూరాన్ని పెంచుతుందనడంలో సందేహం లేదు. రాష్ట్ర ప్రబుత్వం అమలు చేస్తున్న విధానాల పట్ల ప్రజలు సమకూలంగా స్పందించేలాగా పనిచేయాల్సిన అధికారులు ప్రజలను మరింత రెచ్చగొట్టడం సరికాదని నాయకులు చెబుతున్నారు.

## రైతన్నలను దగా చేసిన.. వైకాపా ప్రభుత్వం..!

- జోలాపురంలో బాబుష్యూరిటీ
- భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో
- మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి

2లో



## కుంగిన.. ఎస్ఎస్‌ట్యాంక్ గట్టు..!

- ఆందోళనలో ప్రజలు,రైతన్నలు - ఎస్ఎస్ ట్యాంకును పరిశీలించిన డిఈ మల్లికార్జునయ్య





**హొళగుంద,డిసెంబరు 7,ప్రభాతవార్త :** హొళగుంద గ్రామ సమీపంలో కడ్లెమాగి క్యాంపు దగ్గర రూ.20కోట్లతో 10గ్రామాల ప్రజలకు తాగునీటి సరఫరా కోసం ఎస్ఎస్ ట్యాంకును నిర్మించారు. అయితే ఈ ట్యాంకు నిర్మాణ పనులు నాసిరకంగా ఉండడం వల్ల బుధవారం ఉదయం 9.30గంటలకు గట్టు ఒక్కసారిగా కుంగిపోయిందని ఎస్ఎస ట్యాంకు పక్కనున్న రైతన్నలు సమాచారం అందించారు. తుంగభద్ర డ్యాంలో నీటినిల్వ తక్కువ ఉండడమే కాక దిగువ కాలువకు ఈ నెల 10వ తేదీన నీటి సరఫరాను బోర్డు అధికారులు నిలిపి వేస్తున్నారని వేసవిలో 10గ్రామాల ప్రజలు నీటి సమస ్య ఎదుర్కొ కుండ ఉండడానికి ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు ఎస్ఎస్‌ట్యాంకులో భారీ స్థాయిగా నీటిని నిల్వ ఉంచినట్లు రైతులు,ప్రజలు తెలిపారు. ఎస్ఎస్ ట్యాంకులో భారీ ప్రమాణంలో నీరు ఉండడం వల్ల గట్టుకు ఒత్తిడి తాకిడి ఎక్కువ కావడంతో గట్టు ఒక్కసారిగా కుంగిపోయి మట్టి కిందికి జారిపోయింది. చెరువు గట్టులో అక్కడక్కడ కొంతవరకు చీలికలు ఏర్పడి ఎస్ఎస్ ట్యాంకు నీరు బయటకు పోయే ప్రమాదం ఉందని చెరువు పక్కనున్న రైతులు ఆరోపించారు. వెంటనే ఎక్కడెక్కడ చీలికలు ఏర్పడ్డాయో మరమత్తులు చేయించాలని ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులను కోరారు. ఎస్ఎస్‌ట్యాంకు గట్టులో అమర్చిన నాపరాళ్ల బండలు ఊడి కిందికి పడిపోయాయని ట్యాంకు నీరు మట్టిలో దూరి నానడం వల్ల ఈ ప్రమాదం జరిగిందన్నారు. గట్టు విరిగిపోతే ట్యాంకులో భారీస్థాయిలో ఉన్న నీరు వృధా అవ్వడమే కాక పంటపొలాల్లో చేరి అపార నష్టం జరిగే ప్రమాదం ఉందన్నారు. రాత్రివేళలో గట్టు పగిలిపోతే నీరు చేరి ప్రాణహాని జరుగుతుందని భయాందోళనకు గురవుతున్నారు. ఎస్ఎస్ ట్యాంకు ప్రదేశానికి ఆర్‌డబ్ల్యుఎస్ డిఈ మల్లికార్జున, ఏఈ రాంనీలాలు పరిశీలించి ట్రాక్టర్లతో మట్టిని వేయించి మరమత్తులు చేపడుతున్నట్లు తెలిపారు. ఆ మట్టిని ఆదోని ల్యాబ్‌కు పంపి ల్యాబ్ రిపోర్టు ప్రకారం ఈ మట్టిని వాడినట్లు తెలిపారు. మూడు, నాలుగు అడుగుల మేర నీరు తగ్గించి మరమత్తులు చేపడుతున్నట్లు వారు తెలిపారు.

## బేతంచెర్లకు చేరుకున్న ఆడుదాం ఆంధ్ర క్రీడా సామాగ్రి



**బేతంచెర్ల, డిసెంబర్7, ప్రభాతవార్త:** రాష్ట్రంలో యువతలో క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు ప్రభుత్వం ఆడుదాం ఆంధ్ర పేరుతో ఈనెల 15వ తేది నుండి జనవరి 24వ తేది వరకు వివిధ స్థాయిల్లో జరిగే ఆడుదాం ఆం ధ్ర క్రీడాసామాగ్రి ఎంపిడివో కార్యాలయానికి గురువారం చేరుకుంది. ఆడుదాం ఆంధ్రలోని క్రికెట్, ఖోఖో, వాలీబాల్, కబడ్డీ, బ్యాడ్మింటన్ క్రీడలు ఆడేందుకు 2వేల మంది యువతీయువకులు రిజిస్టర్ చేసుకున్నారని ఏవో దస్తగిరిబాబు తెలిపారు. సంబంధించిన క్రీడాసామాగ్రిని సిబ్బందితో కలిసి ఆయన పరిశీలించారు. ఈ క్రీడల్లో గెలుపొందిన యువత ఐదు స్థాయిల్లో స్థాయికి తగ్గట్లు నగదు బహుమతులను అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

## ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు




**దేవనకొండ, డిసెంబరు 7, ప్రభాతవార్త :** వైసిపి ప్రభుత్వంలో ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు అందించడం జరిగిందని వైసిపి మండల కన్వీనర్ కప్పట్రాళ్ల మల్లికార్జున, ఎంపిపి భర్త లుముంబా, జెసిఎస్ మండల కోఆర్డినేటర్ సిద్దం రాజారెడ్డిలు అన్నారు. గురువారం మండలంలోని పి కోటకొండ గ్రామంలో జగన్ ఎందుకు కావాలి అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంక్షేమ పథకాల ద్వారా గ్రామానికి రూ.24కోట్ల5లక్షలను అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ గౌరీదేవి, ఈఓపిఆర్డి సూర్యనారాయణ, వైసిపి నాయకులు, మీనిగ కృష్ణ, హనుమంతురెడ్డి, లింగన్న, రామచంద్ర, బడేసాబ్ పాల్గొన్నారు.

## డీటీఎఫ్ రాష్ట్రస్థాయి ధర్నా జయప్రదం చేయండి..



**కోసిగి, డిసెంబరు 7, ప్రభాతవార్త :** ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికై ఈ నెల 9వ తేదిన విజయవాడలో డీటీఎఫ్ చేపడుతున్న రాష్ట్రస్థాయి ధర్నాను జయప్రదం చేయాలని డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ (డీటీఎఫ్) జిల్లా కార్యదర్శి వీర గంగాధర్, మండల అధ్యక్షులు సదానందంలు పిలుపునిచ్చారు.. గురువారం మండల పరిధిలోని డి.బెళగల్ పాఠశాల ఆవరణంలో వారు ధర్నాకు సంబందించిన కరపత్రాలను విడుదల చేసారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయుల 25 డిమాండ్లను పరిష్కరించాలని కోరారు.. ప్రాథమిక పాఠశాల విద్యను నిర్వీర్యం చేస్తున్న జీవో 84, 85, 117, 128 లను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేసారు.. ముఖ్యంగా రాష్ట్రంలో ఉన్న 20 వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలన్నారు..ఉద్యోగులకు ఉన్న కాంట్రీబ్యూషన్ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలన్నారు..ప్రతి నెల ఒకటవ తేదిన జీతాలు చెలి ంచాలని, నాడు-నేడు బాధ్యతల నుంచి ఉపాధ్యాయులను తప్పించాలని డిమాండ్ చేసారు.. ఈ డిమాండ్ల పరిష్కారించాలని కోరుతూ విజయవాడలో ఈ నెల 9న తలపెట్టిన రాష్ట్రస్థాయి ధర్నాను ప్రతి ఒక్కరు జయప్రదం చేయాలని కోరారు.. ఈ సమావేశంలో డీటీఎఫ్ జిల్లా బాధ్యులు రాజశేఖర్, వెంకటలక్ష్మి, మీనాక్షి, ఖాజాబందే, తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు..

## ఉపాధ్యాయ సమస్యల కోసం అకుంటిత దీక్షతో పోరాడుతాం

:- ఎస్టియు రాష్ట్ర నాయకులు బంటనహాల్ నాగరాజు



**ఆలూరు, డిసెంబరు 7, ప్రభాతవార్త :** ఉపాధ్యాయ సమస్యల కోసం అకుంటిత దీక్షతో పోరాడుతామని ఎస్టియు రాష్ట్ర నాయకులు బంటనహాల్ నాగరాజు అన్నారు. గురువారం పట్టణంలోని ఎస్టియు ఆలూరు మండల నూతన శాఖను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా అశ్విన్‌కుమార్, మండల ప్రధాన కార్యదర్శిగా రమేష్, ఆర్థిక కార్యదర్శిగా సూర్యనారాయణలను ఎన్నుకున్నారు. ఎన్నికల పట్ల సీనియర్ నాయకులు తిమ్మప్ప, గిరయ్య, రవిశంకర్, వీరన్న, నాగరాజు, కాలప్ప, ఉరుకుందు, రామకృష్ణ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## బడి ఈడు పిల్లలు బడిలోనే అంటు ర్యాలీ



**నందికొట్కూరు, డిసెంబర్ 7, ప్రభాతవార్త:** బడి ఈడు పిల్లలు బడిలోని ఉండాలని పట్టణంలోని బైరెడ్డి నగర్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సలీంబాష తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్ అదేశాల మేరకు విద్యార్థులచే గ్రాస్ ఎన్రోల్మెంట్ రేషియో(జిఈఆర్)కు పట్టణ పురవీధుల గుండా బడి ఈడు పిల్లలు బడిలోనే ఉండాలని, పిల్లలు బడికి పెద్దలు పనికి అంటూ నినాదాలు చేస్తు ఫిజికల్ డైరెక్టర్ శ్రీనాథ్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ చేశారు. 5 ఏళ్ళు పైబడిన18 ఏళ్ళులోపు బడిలో ఉండాలని వక్తలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కమిటీ చైర్మన్ మద్దిలేటి ఆచారి, ఉపాధ్యాయులు శారదమ్మ, అరుణ, విజయభారతి, లలితమ్మ, శంషాద్‌బేగం తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు అందించడంలో ఘోరంగా విఫలమైన వైసిపి

**ఆదోని రూరల్, డిసెంబరు 7, ప్రభాతవార్త :** వైసిపి ప్రభుత్వం అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందించడంలో ఘోరంగా విఫలమైందని టిడిపి మాజీ ఇంచార్జ గుడిసె ఆది కృష్ణమ్మ అన్నారు. గురువారం బాబు షూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని బండిమెట్ట కాలనీలో ఆమె ఇంటింట ప్రచారం నిర్వహించి సూపర్‌సిక్స్ మేనిఫెస్టోను ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సిఎం జగన్ ప్రతిపక్ష హోదాలో ఉన్నప్పుడు పాదయాత్ర చేస్తూ మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చారని అధికారంలోకి వచ్చిన తర్వాత వారి పార్టీ వాళ్లకు మాత్రమే పథకాలు ఇచ్చుకోవడం జరుగుతుందన్నారు. చాలాచోట్ల నిజమైన అర్హులు, పేదవాళ్లు అందరు కూడా చాలా భాదతో కాలం వెల్లదీస్తున్నారన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన వెంటనే 18సం॥లు నిండిన ప్రతి మహిళకు నెలకు రూ.1500లు అందించడం జరుగుతుందన్నారు. అలాగే చంద్రబాబు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి మురళీ, సాదిక్‌వలి, రాఘవరెడ్డి, ఇంద్రానగర్ వీరేష్, పెద్దతుంబళం శీను, నరసప్ప, బాబురావు, లక్ష్మీకాంతరెడ్డి, సురేష్, భరత్ కుమార్, ఈరన్న తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీతోనే సంక్షేమ పథకాలు



**చాగలమర్రి, డిసెంబర్7, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తేనే సంక్షేమ పథకాలు ప్రజలకు అందించడం సాధ్యమని నంద్యాల జిల్లా బీసీసెల్ స్పోక్‌పర్సన్ సల్ల నాగరాజు తెలిపారు. గురువారం మాజీ మంత్రి భూమా అఖిల ప్రియ ఆదేశాల మేరకు 22వ బూత్ పరిధిలోని స్థానిక చెంచుకాలనీలో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఇంటింటికి తిరగి ష్యూరిటీ పత్రాలను ప్రజలకు పంపిణీ చేసి బాబు వస్తే ఈ పథకాలన్ని ప్రజలకు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు వెంకటయ్య, శరత్, మోహన్‌కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సాయిబాబా దేవాలయంలో ప్రత్యేక పూజలు



**ఆదోని రూరల్, డిసెంబరు 7, ప్రభాతవార్త :** మండలంలో బైచిగేరి క్రాస్ వద్ద వెలసిన శ్రీ షిరిడీ సాయిబాబా దేవాలయంలో భక్తులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురువారం కావడంతో సాయిసేవక్‌లు సాయిబాబాకు అభిషేకాలు నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులు, మహిళలు పెద్దసంఖ్యలో తరలివచ్చి సాయిబాబాకు పాలాభిషేకం చేసి తమ మొక్కుబడులు తీర్చుకున్నారు. విచ్చేసిన భక్తులకు అన్నదాన వసతి కల్పించారు. ఈ పూజల్లో మహిళలు, చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మండలంలో పలు రహదారుల స్థాయి మార్పు

**గడివేముల, డిసెంబర్07, ప్రభాతవార్త;** గడివేముల మండలంలోని రెండు రాష్ట్ర రహదారుల స్థాయిని రాష్ట్ర ప్రభుత్వం మార్చింది. 52.45 కి.మీ. నంద్యాల-గడివేముల-మిడుతూరు-నందికొట్కూరు, 109. 82 కి.మీ. పొడవున్న వెలుగోడు-గడివేముల-కాల్వ-వెల్దుర్తి-క్రిష్ణగిరి-కోటకొండ-ఈదులదేవరబండ రాష్ట్ర రహదారులను జిల్లా ప్రధాన రహదారులుగా మారుస్తూ బుధవారం రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

## పండ్ల తోటల పెంపకానికి ప్రత్యేక ప్రోత్సాహం



**కొలిమిగుండ్ల, డిసెంబర్7, ప్రభాతవార్త:** జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో భాగంగా పండ్లతోటల పెంపకానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రోత్సాహన్ని అందిస్తున్నట్లు ఎన్ఆర్ఈజీఎస్ జిల్లా అంబుడ్స్‌పర్సన్ సురేంద్ర కుమార్ పేర్కొన్నారు. గురువారం కొలిమిగుండ్ల మండలం బెలుంశింగవరం గ్రామంలో ఉపాధి హామీ పథకంలో భాగంగా ఏర్పాటుచేసిన పండ్లతోటలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా నిమ్మ, చినీ సాగుచేసిన రైతులతో ప్రత్యేకంగా మాట్లాడి ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహం పై ఆరా తీశారు. అనంతరం స్థానిక ఉపాధి కార్యాలయంలో ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బందితో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. చిన్న, సన్నకారు రైతులు పండ్లతోటల సాగుకు అవగాహన కల్పించాలని సూచించారు. వచ్చే సంవత్సరంలో ఉపాధిహామీ పథకంలో భాగంగా పండ్ల తోటల పెంపకానికి మరింత పెంపొందించాలని సూచించారు. ఏపీవో గంగన్న, రాజబాబు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## బాల కార్మీకులను పెట్టుకుంటే రూ.50వేలు జరిమానా



**నందికొట్కూరు, డిసెంబర్ 7, ప్రభాతవార్త:** చిన్న పిల్లలను (బాల కార్మీకులు)పనులలో పెట్టుకుంటే రూ.50వేలు జరిమానా, రెండు సంవత్సరాలు జైలుశిక్ష పడుతుందని నందికొట్కూరు లేబర్ ఆఫీసర్ వేంకటేశ్వర్లు తెలిపారు. గురువారం ఆయన పట్టణంలోని ఆటో మొబైల్ షాపులు, కిరాణం మర్చెంట్స్, హోటళ్ళను ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం బడి ఈడు పిల్లలు బడిలో ఉండాలని అనేక చర్యలు చేపట్టిందని కావున 18 ఏళ్ళలోపు పిల్లలను, దుకాణాలలో కాని, ఇళ్ళలో కాని పనులలో పెట్టుకోకూడదని ఆయన తెలిపారు.

## 18యేళ్లు నిండిన యువతీయువకులు ఓటునమోదు చేసుకోవాలి - తహశీల్దార్ భారతి



**పగిడ్యాల, డిశంబరు 7, ప్రభాతవార్త :** 18యేళ్లు నిండిన యువతీ యువకులు ఓటు నమోదు చేసుకోవాలనీ తహశీల్దార్ భారతి అన్నారు. మండల కేంద్రమైన పగిడ్యాలలో గురువారం ఓటు పమోదే ఓటుహక్కుపై అవగాహన కల్పించేందుకుగాను జెడ్పీపాఠశాల, మోడల్‌స్కూల్ విద్యార్థినీ, విద్యార్థులు భారీర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా తహశీల్ధార్ భారతి మాట్లాడుతూ యువతీ, యువకులు ఓటును తప్పనిసరిగా నమోదు చేసుకుని ఓటుహక్కును వినియోగించుకోవాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ బివి.రమణ, ఎంఈఓ సుభాన్, సర్పంచ్ శేషన్న, జెడ్పీపాఠశాల హెచ్ఎం మదుసూధనరావు, మోడల్‌స్కూల్ సీనియర్ లెక్చరర్ సి.వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి ఉపేంద్రారెడ్డి, మండల అభివృద్ధికార్యాలయ సిబ్బంది, సచివాలయ సిబ్బంది ఆయా పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## మోత్కూరులో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర



**వెలుగోడు, డిసెంబర్ 7, ప్రభాతవార్త:** మండల పరిధిలోని మోత్కూరు, మాధవరం గ్రామ పంచాయితీలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర -డ్రోన్ టెక్నాలజీ కేంద్ర పథకాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వం గ్రామీణ ప్రజలు, రైతులకు అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి, అర్హులైన లబ్దిదారులకు కేంద్ర పథకాలను ఏఓ పవన్‌కుమార్ వివరించారు. డ్రోన్ సాయంతో వ్యవసాయ ఎలా చేయవచ్చో డ్రోన్ టెక్నాలజీ లాంటి సరికొత్త సాంకేతిక పరిజ్ఞానంపై ఏఓ అవగాహన కల్పించారు. సోయిల్ హెల్త్ కార్డు స్కీం, ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన పథకం లాంటి కేంద్రం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను తెలిపారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా రైతు శిక్షణా కేంద్రం ఏఓ హేమలత, ఏఇఓ సుధారాణి, ఆర్‌బికె ఇన్‌చార్జ్ నాలింగం, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## 9న ఎస్టీయు జిల్లా వార్షిక కౌన్సిల్ సమావేశం

**కర్నూలు విద్య, డిసెంబరు 7, ప్రభాతవార్త:** ఎస్టీయు జిల్లా వార్షిక కౌన్సిల్ సమావేశం ఈనెల 9న శనివారం స్థానిక సలామ్ ఖాన్ ఎస్టీయు భవన్ నందు జరుగుతుందని జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్ గోకారి, టికె జనార్ధన్‌లు ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి మాజీ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి, రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎల్ సాయి శ్రీనివాస్, హెచ్ తిమ్మన్న, ఆర్థిక కార్యదర్శి ఎంవిఎస్ఎన్ ప్రసాద్, ఉపాధ్యాయవాణి సంపాదకులు గాజుల నాగేశ్వర్‌రావు తదితరులు ముఖ్య అతిథులుగా హాజరవుతారని తెలిపారు. సమావేశంలో సంఘ నిర్మాణం, విద్య, ఉపాధ్యాయ రంగ సమస్యలు, పిఆర్సీ, డిఎ బకాయిలు, జడ్పీ పిఎఫ్ రుణాలు మధ్యంత భృతి వంటి అనేక అంశాలపై చర్చ జరుగుతుందన్నారు. అనంతరం జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకుంటారని తెలిపారు. జిల్లాలో ఉన్నటువంటి రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా కార్యవర్గ సభ్యులు, మండల, నగర పాలక, పురపాలక అధ్యక్ష ప్రధాన ఆర్థిక కార్యదర్శులు కౌన్సిలర్లు, సీనియర్ నాయకులు వివిధ కమిటీల కన్వీనర్లు, కో కన్వీనర్లు, ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

## అంగన్‌వాడీ సమ్మె వాయిదా



**చాగలమర్రి, డిసెంబర్7, ప్రభాతవార్త:** ప్రస్తుత తుఫాన్ ప్రభావం వల్ల రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 8వ తేదిన జరగాల్సిన అంగన్‌వాడీల నిరవధిక సమ్మె వాయిదాపడినట్లు రా ష్ట్ర కమిటీ తెలియజేయడం జరిగిందని అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ వెల్ఫేర్స్ అసోయేషన్ ఏఐటీయుసీ అనుబంధ సంస్థ రాష్ట్ర కౌన్సిల్‌మెంబర్ చంద్రకళ గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తుఫాన్ ప్రభావం వల్ల ప్రజలు కష్టాల్లో ఉండి పంటలు నష్టపోయి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కొన్ని చోట్ల అంగన్‌వాడీ కేంద్రాల్లోనే ప్రభుత్వ సహాయ కార్యక్రమాలు, భోజన వసతులు ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వాధికారులు, మాత శిశుసంక్షేమశాఖ మంత్రులతో జరగాల్సిన చర్చలు వర్షంప్రభావం వల్ల డిసెంబర్ 11వ తేదికి వాయిదా వేయడం జరిగిందన్నారు. వాయిదా వేసే ముందు యూనియన్ రాష్ట్ర వ్యాప్తంగా అనేక జిల్లాల అంగన్‌వాడీ కార్యకర్తల అభిప్రాయాలు తెలుసుకుని వాయిదా వేయడం జరిగిందని తెలిపారు. 11వ తేది చర్చలు సానుకూలంగా లేకపోతే డిసెంబర్ 12వ తేది నుండి నిరవధిక సమ్మె చేయాలని రాష్ట్ర యూనియన్ నిర్ణయించినట్లు ఆమె తెలిపారు.

## అంగన్‌వాడీల నిరవధిక సమ్మెను విజయవంతం చేయండి



**కొలిమిగుండ్ల, డిసెంబర్7, ప్రభాతవార్త:** చిరు ఉద్యోగులైన అంగన్‌వాడీలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలంటూ శుక్రవారం నుండి అంగన్‌వాడీ కార్యకర్తలు చేపడుతున్న నిరవధిక సమ్మె కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దావీదు పిలుపునిచ్చారు. అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఈ ధర్నా చేపడుతున్నట్లు వెల్లడించారు. అంగన్‌వాడీ కార్యకర్తల నిరవధిక సమ్మెకు కార్మికులు, కర్షకులు, వివిధ వర్గాల ప్రజలు మద్దతు తెలపాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ సభ్యులు పద్మావతి, రేణుక, అనిత తదితరులు పాల్గొన్నారు.

## శివాలయంలో వనభోజన కార్యక్రమం



**చాగలమర్రి, డిసెంబర్7, ప్రభాతవార్త:** స్థానిక చిన్నమకానం కాలనీలో వెలసిన పాతరామలింగేశ్వరస్వామి ఆలయంలో ఆలయ కమిటీ చైర్మన్ రామసుబ్బారెడ్డి కమిటీ ఆధ్వర్యంలో ఏకాదశిని పురస్కరించుకుని వనభోజనాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ లక్ష్మీదేవమ్మ, మండల వైసీపీ కన్వీనర్ కుమార్‌రెడ్డి, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు గణేష్‌రెడ్డిలు రామలింగేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. అలాగే రామలింగేశ్వరస్వాముల వారికి అభిషేకం, అమ్మవారికి ఒడిబియ్యం, లలిత పారాయణం, వివిధ రకాల పూజలను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు చక్రపాణి గౌడ్, శ్రీనివాసగౌడ్, దామోదారం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి వనభోజన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వాటర్ ట్యాంకు నిర్మాణానికి భూమిపూజ



**గడివేముల, డిసెంబర్07, ప్రభాతవార్త;** మండలంలోని బిలకలగూడూరు గ్రామంలోని జగనన్న కాలనీలో వాటర్ ట్యాంకు నిర్మాణానికి గురువారంనాడు భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు. జల జీవన్ మిషన్ పథకం కింద వాటర్ ట్యాంకులు నిర్మిస్తున్నట్లు బిలకల గూడూరు వైసీపీ నాయకుడు సొసైటీ చైర్మన్ పోగుల చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. ప్రజలకు తాగునీటి కష్టాలు లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యులు ఆర్.బి.చంద్రశేఖర్‌రెడ్డి, చంద్రమౌళీశ్వర్‌రెడ్డి, చిందుకూరు కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌టిఆర్ విగ్రహ కూల్చివేత దారుణం

**హొళగుంద, డిసెంబరు 7, ప్రభాతవార్త :** స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు విగ్రహాన్ని కూల్చివేయడం దారుణమని తెదేపా మండల కన్వీనర్ డాక్టర్ తిప్పయ్య అన్నారు. ఆలూరు తెదేపా ఇంచార్జ కోట్ల సుజాతమ్మ ఆదేశాల మేరకు గురువారం హొళగుందలోని బస్టాండ్‌లో ఎన్‌టిఆర్ విగ్రహ కూల్చివేతను తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాపట్ల మండలం భక్తిపూడి గ్రామంలో ఎన్‌టిఆర్ విగ్రహాన్ని కూల్చివేయడం సరైంది కాదన్నారు. వైకాపా నాయకులు ఓటమి భయంతోనే ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడుతుందన్నారు. రాష్ట్ర ప్రజలు అన్నీ గమనిస్తున్నారన్నారు. తెలంగాణలో ఎలా జరిగిందో ఏపిలో కూడా తెదేపా విజయం ఖాయమవుతుందని వారు తెలియజేశారు. 6నెలల్లో ఎవరైతే ఎన్‌టి రామారావు విగ్రహాన్ని కూల్చివేశారో వారితోనే నూతన విగ్రహాన్ని ఏర్పాటు చేయిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గాదిలింగప్ప, శేషప్ప, పీరా, మల్లికార్జున, ఫకృద్దీన్, యువ నాయకులు మంజునాథ్ గౌడ్, మల్లయ్య, హనుమంతు, టిఎన్ఎస్ఎఫ్, ఐ టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రైతన్నలను దగా చేసిన వైకాపా ప్రభుత్వం..!

**బనగానపల్లె రూరల్, డిసెంబరు 7, ప్రభాతవార్త:** రైతన్నలు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించకుండా వైకాపా ప్రభుత్వం వారిని దగా చేసిందని బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి ఆరోపించారు. గురువారం మండలంలోని జోలాపురం గ్రామంలో బాబు ష్యూరిటి - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి అధ్వర్యంలో స్థానిక టిడిపి నాయకులతో కలిసి నిర్వహించారు. ముందుగా మాజీ ఎమ్మెల్యే బీసీ గ్రామానికి చేరుకోగానే గ్రామ ప్రజలు, మహిళలకు ఆయనకు గజమాలలతో పూలవర్షం కురిపిస్తు ఘనస్వాగతం పలికారు. ఇందులో భాగంగానే ఆయన ఇంటింటికి తిరుగుతూ ఇటీవలే తెదేపా జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు భవిష్యత్తులో రాష్ట్రం అభివృద్ధి చెందేందుకు ప్రతిష్టాత్మకంగా రూపొందించిన సూపర్‌సిక్స్ పథకాలతో మ్యానిఫెస్టోను ప్రజలకు అందజేసి వారి ప్రయోజనాలు వివరించారు. అదేవిధంగా తెదేపా అధికారంలోకి రాగానే ప్రతికుటుంబానికి రూ.1.22 లక్షల్లో లబ్దిచేకూరుతుందని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం అధికారం చేపట్టిన నాలుగున్నర సంవత్సరాలుగా అతివృష్టి, అనావృష్టి దానిక తోడుగా సిఎం జగన్‌మోహన్‌రెడ్డి వికృతచేష్టాలతో రైతులు కష్టాల్లో మునిగితెలుతున్నారని తెలిపారు. నాడు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు జగన్‌మోహన్‌రెడ్డి రైతుల పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తామని హామి ఇచ్చి తీరా అధికారంలోకి వచ్చాక ఆ హామిని విస్మరించడమే కాకుండా రైతుల మోటార్లకు మీటర్లు బిగిస్తామని వారిని భయాభ్రాంతులకు గురిచేస్తున్నారు. దీనికి రైతన్నలు తీవ్ర ఇబ్బందులు పడుతూనే ఈ అసమర్థ వైకాపా ప్రభుత్వం రైతుల కష్టాలను గాలికి వదిలేసి రాక్షస ఆనందం పొందుతుందన్నారు. అదేవిధంగా ప్రజలకు మాయమాటలు చెప్పి మభ్యపెడుతున్నారని దుయ్యబట్టారు. రైతు వైకాపా ప్రభుత్వంలో నష్టపోతున్నారని వారికి ఇన్‌ఫుట్ సబ్సిడి గానీ, వారికి అవసరమైన ఎరువులు, విత్తనాలు సబ్సిడీ ద్వారా ప్రభుత్వం అందజేయడం లేదని పేర్కొన్నారు. అలాగే కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నిధులతో కలుపుకొని రైతు భరోసా పథకం ద్వారా ప్రతి రైతులకు రూ.13500లు అందజేయడం జరుగుతుందని కానీ మొత్తం జగన్‌రెడ్డి ఇస్తున్నారని అర్భాటాలు చేస్తున్నారన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే అన్నదాత పథకం ద్వారా రాష్ట్రంలో ప్రతిరైతుకు ఏడాదికి రూ.20 వేలు ఆర్థికసాయం అందించేవిధంగా టిడిపి నిర్ణయించిందని తెలిపారు. అలాగే యువగళం పథకం ద్వారా ఏపీలో 20 లక్షల మంది నిరుద్యోగులకు ఉపాధితో పాటు ప్రతినిరుద్యోగికి యువగళం నిధి కింద రూ.3 వేలు టిడిపి అధికారంలోకి రాగానే అందిస్తుందని తెలిపారు. అనంతరం జోలాపురం గ్రామ పంచాయితీలో మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు 2014 నుంచి 2019 వరకు రూ.212 లక్షలతో అభివృద్ధి చేయడం జరిగిందని మాజీ ఎమె ్మల్యే ప్రజలకు లెక్కలతో సహా వివరించారు. పాతపాడు సర్పంచ్ బెడదల మహేశ్వర్‌రెడ్డి, కె శివుడు, తలారి తిరుమలయ్య, జి రమణ, హరికృష్ణ, నాగేశ్వర్‌రావు, జి వుశేని, సుబ్బరాయుడు, కృష్ణానాయక్, సంగు శంకేశ్వర్‌రెడ్డి, స్థానిక టిడిపి నాయకు లు, కార్యకర్తలు, మహిళలు, బీసీ అభిమానులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## దస్తావేజుల లేఖరులకు న్యాయం చేయండి : బిటి నాయుడు



**కర్నూలు న్యూసిటి,డిసెంబరు 7, ప్రభాతవార్త:** అస్తుల రిజిస్ట్రేషన్ కోసం రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చినటువంటి 2.0 విధానం వల్ల ప్రజలకు, దస్తావేజుల లేఖరులకు ఎన్నో ఇబ్బందులు ఎదురవు తున్నాయని వైసీపీ ప్రభుత్వం తీసుకువచ్చినటువంటి 2.0 విధానాన్ని తక్షణమే ఉపసంహారించుకోవాలని టిడిపి జిల్లా అధ్య క్షులు బిటి నాయుడు, మాజీ ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డి, కోడుమూ రు టిడిపి ఇంచార్జీ అకేపోగు ప్రభాకర్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డికి డిమాండ్ చేశారు. జిల్లా రిజిస్ట్రేషన్ కార్యాలయం వద్ద గత వారం రోజులుగా 2.0 విధానాన్ని వ్యతి రేకిస్తు రోడ్లపై టెంట్‌లు వేసుకొని నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈసందర్భంగా వారు జిల్లా రిజి స్ట్రార్ నాగేశ్వర్‌రావును కలిసి సమస్యను వారి దృష్టికి తీసుకెళ్లెం దుకు ప్రయతి ్నంచగా వారిని కలిసేందుకు వెళ్లిన ప్రతినిధులైన టిడిపి నాయకులు చెప్పె విషయాన్ని కూడ వినకుండా ఎందు కోచ్చామన్న విషయాన్ని తెలుసుకోకుండా పూర్తిగా నిర్లక్ష్యంగా ప్రభుత్వం తరుపున వకాలత్ పుచ్చుకొని మాట్లాడారు. డాక్యు మెంట్ రైటర్ల జీవనోపాధిని కోల్పోకుండా చూడాలని వారు కోరారు. ప్రజల అస్తులకు రక్షణ కల్పించేందుకు వారి డాక్యు మెంట్లను వెంటనే సంబంధిత వ్యక్తలకు అందిజేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. డాక్యుమెంట్ రైటర్స్ చేస్తున్న న్యాయమైన పోరాటం గురించి టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు దృష్టికి తీసుకెళ్తామని 2.0 విధానాన్ని రద్దుచేసేంత వరకు వారికి అండగా ఉంటామని తెలిపారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు దస్తావేజు సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## సమాజానికి చేసే సేవలోనే ఆనందం..!

**- కర్నూలు స్పెషల్ డిఎస్పీ షేక్ మహబూబ్ భాషా**



**కర్నూలు రూరల్,డిసెంబరు 7,ప్రభాతవార్త :** సమాజానికి చేసే సేవ లోనే ఆనందం ఉందని కర్నూలు స్పెషల్ డిఎస్పీ షేక్ మహ బూబ్ భాషా అన్నారు. బుధవారం నగరంలో వేకువజామున రాజకుమార్ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు రత్నకుమారి ఆధ్వ ర్యంలో కర్నూలు నగర స్పెషల్ డిఎస్పీ షేక్ మహబూబ్ భాషా ముఖ్యఅతిథిగా పాల్గొని నగరంలోని కొత్త బస్టాండ్,పాత బస్టాం డ్,పెద్ద ఆసుపత్రి,రైల్వేస్టేషన్ పరిసర ప్రాంతాల్లో ఫుట్‌పాత్‌లపై ఆశ్రయం పొందుతున్న అనాథలు,అభాగ్యులు చలిని తట్టుకునే విధంగా మంచి నాణ్యమైన దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ సమాజానికి సేవ చేయడంలోనే మనసుకు నిజమైన ఆనందం ఉంటుందని అన్నారు. అభాగ్యులకు సేవ చేసే గుణం ఆ మనిషి గొప్పతనాన్ని తెలియజేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఒకేషనల్ కాలేజ్ ప్రిన్సిపల్ నాగస్వామి నాయక్,లెక్చరర్ సోమేష్,అభయ హాస్పిటల్ మేనేజర్ శ్యామ్,సింగర్ రాణిలు పాల్గొన్నారు.

## అసాంఘిక కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి

**-ఆత్మకూరు పోలీస్ సబ్ డివిజన్ అధికారి ఎ.శ్రీనివాసరావు**



**కొత్తపల్లి, డిశంబర్ 7 ప్రభాతవార్త :** అసాంఘిక కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి ఉంచాలని ఆత్మకూరు పోలీస్ సబ్ డివిజన్ అధికారి ఎ.శ్రీనివాసరావు పోలీస్ సిబ్బందికి సూచించారు. ఆయన గురు వారం కొత్తపల్లి పోలీస్ స్టేషన్‌ను తనిఖి చేసి కేసులకు సంబం దించిన ద స్త్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసాంఘిక కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి ఉంచా లని,పెండింగ్ లో ఉన్న కేసులను త్వరగా పరిష్కరించాలన్నారు. స్టేషన్ కు వచ్చేవారితో సిబ్బంది స్నేహపూర్వకంగా మెలగాలన్నా రు. రాబోవు ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని సమస్యత్మక గ్రామాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని పోలీస్ సిబ్బందికి దిశానిర్దేశం చేశారు.అనంతరం ఆయన పోలీస్ క్వార్టర్స్ ను తనిఖీ చేసి పట్టుబడిన వాహనాలను పరిశీలించారు.అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణంలో ఒక మొక్క నాటాడు.అనంతరం మండలం లోని దుద్యాల గ్రామంలో ఉన్న ఎస్సీ,ఎస్టీ కేసుపై దర్యాప్తు నిర్వహించి గ్రామ ప్రజలకు చట్టలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఆత్మకూరు సీఐ నాగభూషణం,ఎస్సై హుసేన్ బాష, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## జగనన్న కాలనీలకు అర్హులైన లబ్దిదారులకు త్వరలో ఇసుక పంపిణి

**వార్త కథనానికి స్పందించిన హౌసింగ్ ఏఈ ఉమామహేశ్వరరెడ్డి**

**లబ్దిదారులు అపోహలు నమ్మవద్దు 5 టన్నుల ఇసుక తప్పనిసరి**

**జగనన్న ఇంటి నిర్మాణ పనులను శరవేగంగా పూర్తిచేసుకొండి**

**ఆత్మకూరు డిసెంబర్7,ప్రభాతవార్త:** జగనన్న కాలనీలలో ఇంటి నిర్మాణ పనులు చేసుకుంటున్న అర్హులైన లబ్దిదారులకు అతి త్వరలోనే ఇసుక పంపిణి చేయడం జరుగుతుందని ఆత్మకూరు హౌసింగ్ ఏఈ ఉమామహేశ్వరరెడ్డి గురువారం వెలువడిన ఇసుక మాఫియా దందా అనే శీర్షిక వార్త తెలుగు జాతియ దిన పత్రికలో పాఠకులకు ప్రచురితం అయింది. జగనన్న కాలనీలలో లబ్దిదారులకు ఇసుక అందడం లేదనే కథనానికి హౌసింగ్ అధికారులు స్పందించారు. ఈ సందర్భంగా హౌసింగ్ ఏఈ మాట్లాడుతూ గత 25 రోజుల నుంచి జగనన్న కాలనీలో ఇంటి నిర్మాణ పనులు చేపడుతున్న లబ్దిదారులకు ఇసుక అందడం లేదని తెలిపారు. అతి త్వరలోనే ఇసుక కొరత లేకుండా లబ్దిదారులకు 5 టన్నుల ఇసుక తప్పని సరిగ్గా కాట వేసి అందిస్తామని అన్నారు. లబ్దిదారులు అపోహలు నమ్మవద్దని వివరించారు. జగనన్న కాలనీలో ఇంటి నిర్మాణ పనులను శరవేగంగా పూర్తి చేసుకోవాలని వివరించారు. ఇసుక కొరతతో ఇబ్బందులు పడుతున్న జగనన్న ఇంటి నిర్మాణంకు చెందిన లబ్దిదారులు హౌసింగ్ అధికారుల దృష్టికి తీసుకోని రావాలని ప్రభాతవార్తతో తెలియజేశారు.

# విద్యా వైద్యానికి సర్కార్ పెద్దపీట : ఎమ్మెల్యే



**జూపాడుబంగ్లా, డిసెంబర్ 7, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం విద్యా వైద్యరంగాలకు పెద్దపీట వేసిందని నందికొట్కూరు ఎమ్మెల్యే తొగూరు ఆర్థర్ అన్నారు. జూపాడు బంగ్లా మండలంలోని తూడిచెర్ల గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం నిధులు రూ.20 లక్షలతో నిర్మించిన సిసి రోడ్లు, రూ.21 లక్షలతో నిర్మించిన హెల్త్‌వెల్‌నెస్ సెంటర్ల గురువారం ఆయన ప్రాంభించారు.ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ ఎంతో మంది పేదలు కార్పోరేట్ ఆసుపత్రుల్లో లక్షలు ఖర్చు పెడుతున్నా మెరుగైన వైద్యం అందడం లేదని, ఉచితంగా వైద్యం అందించడానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. కుల మత, రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత జగనన్నకే దక్కుతుందన్నారు. నియోజక వర్గంలోని గ్రామాల అభివృద్ధి కోసం గడపగడప నిధులు కాకుండా ప్రతి గ్రామానికి అదనంగా మరో రూ . 20లక్షలు నిధులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి దృషికి తీసుకెళ్లగా అందుకు ఆయన సానుకూలంగా స్పందించారన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సరిగా లేకపోయిన్నటికి ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రిదేనన్నారు. కరోనా వ్యాది వ్యాప్తి చెందకుండా నియంత్రించిన ఏకైక రాష్ట్రం ఆంధ్ర ప్రదేశేనన్నారు. పారుమంచాల నుండి మద్దూరు వరకు 9.4కిలో మీటర్ల రోడ్డు నిర్మాణానికి రూ4.80 కోట్లు నిధులు మంజూరైయాన్నారు. ఈ పనులకు సంబందించిన టెండర్లు పూర్తి కావడం జరిగిందని, వారం రోజుల్లో రోడ్డు నిర్మాణం పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ పుల్లయ్య యాదవ్, ఎంపిడిఓ నూర్జహాన్, పిఆర్‌డి ధనిబాబు, ఎఈ బషీర్, డిప్యూటీ తహాశీల్దార్ నాగన్న, ఆర ఐ శ్రీరంగారెడ్డి, ఎంపిపి సువర్ణమ్మ,సర్పంచ్ బాల మద్దిలేటి, వైద్యా ఆరోగ్య శాఖ ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ డాక్టర్ కాంతారావు, వైద్యాధికారి మౌనిక, హెల్త్‌వెల్‌నెస్ సెంటర్ స్థలదాత పద్మనాభయ్య, ఎంపిఈఓ గుట్టలయ్య, పిహెచ్ఎన్ బ్రహ్మారాంబ, సూపర్‌వైజర్ జయకుమారి, ఎంఎల్‌హెచ్‌పి అఖిల, ఆరోగ్యకార్యకర్త సూర్య కళ, నాయకులు నీల కంఠేశ్వరరెడ్డి, సత్యనారాయణ శెట్టి, దొంతుల నరసింహుడు, శివానందరెడ్డి, దేవసాయం, ఉస్మాన్ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబుతోనే రాష్ట్ర ప్రజల భవిష్యత్తుకు గ్యారెంటీ



**బనగానపల్లె రూరల్, డిసెంబరు 7, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుతోనే రాష్ట్ర ప్రజల భవిష్యత్తుకు గ్యారెంటీ లభిస్తుందని మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి సతీమణి, రాష్ట్ర సాయి బాక్సింగ్ చైర్‌పర్సన్ బీసీ ఇంద్రారెడ్డి అన్నారు. అదేవిధంగా మనరాష్ట్రానికి చంద్రబాబు నాయుడు దిక్చూచీలాంటి వారని టిడిపి నంద్యాల జిల్లా వాణిజ్యవిభాగం అధ్యక్షులు టంగుటూరి శ్రీనయ్య అన్నారు. ఈమేరకు మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి అదేశాల మేరకు ఆయన సతీమణి బీసీ ఇంద్రారెడ్డి అధ్వర్యంలో పట్టణంలోని ఎన్‌జిఒ కాలనీలో టంగుటూరి శ్రీనయ్య నివాసం నుంచి బాబుష్యూరిటి భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం గురువారం నిర్వహించారు. ముందుగా బీసీ ఇంద్రారెడ్డి టంగుటూరి శ్రీనయ్య నివాసం వద్దకే చేరుకోగానే స్థానిక నాయకులు టంగుటూరి శ్రీనయ్యతో పాటు బానసంచా పేల్చి పూలవర్షం కురిపిస్తు ఆమెకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం బీసీ ఇంద్రారెడ్డి శ్రీనయ్య నివాసంలో అతిధ్యాన్ని స్వీకరించారు. తదనంతరం నివాసం నుంచి బాబుష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర ్వహించారు. అలాగే ఇంటింటికి తిరుగుతూ టిడిపి ప్రకటించిన మ్యానిఫెస్టో లోని సూపర్‌సిక్స్ పథకాలను వివరించి వాటి ప్రయోజనాలు తెలియజేశారు. అదేవిధంగా అయా ప్రజలతో వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో భాగంగా బిసి ఇంద్రారెడ్డి మాట్లాడుతూ బనగానపల్లె పట్టణంలో గత ఏడు రోజుల నుంచి బాబుష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఈకార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన వస్తుందని తెలిపారు. అదేవిధంగా ప్రజలు పడుతున్న ఇబ్బందులను తమ దృష్టికి తీసుకువస్తున్నారని తెలిపారు. అదేవిధంగా వారు ప్రజలు గత టిడిపి హయాంలో జరిగిన అభివృద్ధి తప్పా ఈ ప్రభుత ్వంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదన్నారని వారన్నారు. వారికి బీసీ ఇంద్రారెడ్డి టిడిపి అధికారంలోకి రాగానే అన్ని సమస్యలు పరిష్కరిస్తామని మాజీ ఎమ్మెల్యే పట్టణాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేస్తారని హామి ఇచా ్చరు. అలాగే టిడిపి ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలతో రైతులకు, మహిళలకు, నిరుద్యోగులకు న్యాయం జరగడంతో పాటు ప్రతికుటుంబానికి రూ.1.22 లక్షల అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. చంద్రబాబు పాలనలోనే అన్నివర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని తెలిపారు. అనంతరం టంగుటూరి శ్రీనయ్య మాట్లాడుతూ మాజీ ముఖ ్యమంత్రి చంద్రబాబు నాయుడు మన రాష్ట్రానికి దిక్చూచీ లాంటివారని ఆయన పాలనలోనే అన్నివర్గాల ప్రజలు సుఖసంతోషాలతో ఉండేవారని తెలిపారు. టిడిపి అధికారంలోకి రాగానే సూపర్‌సిక్స్ పథకాలతో అందరికి న్యాయం చేయడమే కాక అనేకమైన పరిశ్రమలు నెలకొల్పి నిరుద్యోగ యువత ఉపాధి కల్పిస్తారని వారికి యువగళం ద్వారా నిరుద్యోగభృతి ఇవ్వడం జరుగుతుందన్నారు. రానున్న ఎన్నికల్లో టిడిపి ఓటువేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యేగా బీసీ, ముఖ్యమంత్రిగా చంద్రబాబును ఎన్నుకోవాలని తెలిపారు. ఈకార్యక్రమంలో పట్టణ ఉప సర్పంచ్ బుర్రానుద్దీన్, టిడిపి పట్టణ అధ్యక్షులు దూదేకుల కాశింబాబు, బొబ్బల రామమద్దిలేటి రెడ్డి, బొబ్బల గోపాల్‌రెడ్డి, ముస్లీం మైనార్టీ అధ్యక్షులు రాయలసీమ సలాం, టిప్‌టాప్ కలాం, వెలకమ్ పోటోస్టూడియో అల్తాఫ్, 2వ వార్డు మెంబరు లాయర నాగేంద్రారెడ్డి, బచ్చు భాస్కర్, తప్పెట ప్రసాద్, యాగంటి పల్లె సుధాకర్, కాసుల జంగం శెట్టి, మౌలాలి, శ్రీవిష్ణు ఫౌండేషన్ అదినేత కొణిదేల పుల్లారెడ్డి, దూదేకుల మౌలాలి, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ ఆదరించండి - బీవీ సుబ్బారెడ్డి



**బనగానవల్లె, డిసెంబర్7, ప్రభాతవార్త:** పట్టణంలోని బీవీ సుబ్బారెడ్డి ఫంక్షన్‌హాల్ నందు బీజేపీ బనగానపల్లె అసెంబ్లీ కన్వీనర్ బీవీ సుబ్బారెడ్డి గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సుబ్బారెడ్డి మాట్లాడుతూ రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో బనగానపల్లె అసె ంబ్లీలో పోటీచేయబో యే బీజేపీని ఆదరించాలని బనగానపల్లె నియోజకవర్గ ఓటర్లను కోరారు.కొన్ని సంవత్సరాల నుండి అనేక యుద్దాలు,ఎంతో మంది ప్రాణత్యాగాలు,బలిదానాలు ఇలా అనేకంగా జరిగినా కూడా రామమందిరం నిర్మాణం చేపట్టలేకపోయారు.బీజేపీ ప్రభుత్వం వచ్చిన తరువాత ఏ చిన్నగొడవ జరగకుండా రక్తపుబొట్టు చిందించకుండా నేడు రామమందిరం పూర్తవుతుందని చెప్పారు.అందుకు భారతీయజనతా పార్టీని ఆదరించాలని తెలిపారు.ప్రపంచ దేశాలు కరోనాతో ఆర్థికంగా,ఆరోగ్యపరంగా,మానసికంగా కుదేలైన పరిస్థితి మనం చూశామన్నారు.కాని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం దేశ ప్రజలందరిని సంఘటితం చేసి కరోనా లాంటి మహమ్మారి పై విజయం సాధించామన్నారు.కరోనా సమయంలో పేద,మధ్యతరగతి ప్రజానీకానికి అండగా ఉంటూ కరోనా ప్రారంభం నుండి రాబోవు ఐదు సంవత్సరాల వరకు 80కోట్ల మందికి ఉచితంగా బియ్యాన్ని అందించిన గొప్పఘనత బీజేపీదేనని ఆయన పేర్కొన్నారు.ఈ దేశం రైతాంగం పై అధికంగా ఆధారపడి జీవన మనుగడ కొనసాగిస్తుంటుంది.రైతన్నలకు దేశవ్యాప్తంగా సంవత్సరానికి రూ.6వేలు చొప్పున ప్రతి రైతులకు అందిస్తూ చేదోవాదోడుగా నిలుస్తున్న పీఎం కిసాన్ సమ్మాన్ నిధి యోజన బీజేపీ ప్రభుత్వం అమలుపరుస్తుందని తెలిపారు.అలాగే జాతీయ ఉపాధిహామీ పథకానికి అత్యధిక నిధులు కేటాయిస్తూ అత్యధికంగా దినసరి కూలీ పెంచిన ఘనత బీజేపీ ప్రభుత్వానిదేనని తెలిపారు.స్వచ్ఛభారత్ పేరుతో గ్రామీణ ప్రాంతం మరియు పట్టణ ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండేందుకు అధిక శాతం నిధులు కేటాయించి నేడు సంపూర్ణ స్వచ్ఛభారత్ వైపు అడుగులు వేస్తున్న పరిస్థితి బీజేపీ ప్రభుత్వ కల్పిస్తుందన్నారు.బీజేపీ ప్రభుత్వం ఆయుష్మాన్ భారత్ పేరిట ప్రతి కుటుంబానికి ఉచిత వైద్యం అందించేందుకు దేశవ్యాప్తంగా ఎంతో కృషి చేస్తుందన్నారు. గ్రామాల్లో నిర్మిస్తున్న సిమెంట్‌రోడ్లు,సచివాలయాలు జాతీయ ఉపాధి హామీపథకం నిధుల ద్వారా చేస్తున ్నరన్నారు.ప్రపంచ దేశాలు తమ ఉనికిని కాపాడుకునేందుకు,తమ దేశాన్ని కాపాడుకునేందుకు భారతదేశ స్నేహాన్ని కోరుకుంటున్న తీరు రాబోయే తరాల్లో భారతదేశం అగ్రగామిగా నిలుస్తుందన్నా రు.బీజేపీ ప్రభుత్వం ఆర్టికల్ 370 రద్దుచేసి జమ్ముకాశ్మీర్‌ను భారతదేశంలో అంతర్భాగం చేసి నేడు పర్యాటక ప్రదేశంగా తీర్చిదిద్దిన ఘనత బీజేపీకి దక్కుతుందన్నారు.ఇలా అనేక విషయాలను నియోజకవర్గంలోని ఓటర్లు తెలుసుకుని రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో రామమందిరం నిర్మాణం పూర్తిచేస్తున్న సందర్భంగా శ్రీరామచంద్రుడికి మీ మద్దతు తెలిపినట్లుగా మీ ఓటు బీజేపీని ఆదరించే విధంగా ఉండాలని ఆయన కోరారు.

## ఓటర్ నమోదు పై అవగాహన ర్యాలీ




ఫోటోరైటప్:7బిపిఎల్14: ర్యాలీ చేస్తున్న రెవెన్యూ సిబ్బంది

**బనగానపల్లె,డిసెంబర్7,ప్రభాతవార్త:** 18సంవత్సరాలు ఉన్న ప్రతిఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని తహసీల్దార్ కిషోర్ కుమార్‌రెడ్డి సూచించారు.భారత ఎన్నికల కమిషన్,జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సామూన్ ఆదేశాల మేరకు గురువారం తహసీల్దార్ కిషోర్ కుమార్‌రెడ్డి,ఎన్నికల డిప్యూటిషన్ తహసీల్దార్ పవన్‌కుమార్‌రెడ్డిల ఆధ్వర్యంలో కార్యాలయ సిబ్బందితో కలిసి ఓటరు నమోదుపై పట్టణంలో అవగాహన రా ్యలీ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు 18 సంవత్సరాలు ఉన్న యువతీ,యువకులు ఓటరుగా నమోదు చేసుకునేందుకు ఫారం-6ను పూర్తిచేసి బీఎల్‌వోలు,సంబంధిత కార్యాలయాల్లో లేదా ఎన్నికల కమిషన్ సూచించిన ధృవపత్రాలతో ఆన్‌లైన్ ద్వారానైనా దరఖాస్తు చేసుకోవచ్చునని ఆయన తెలిపారు.ఓటు అనేది ప్రజాస్వామ్యంలో వజ్రాయుధం వంటిదని ఓటు ద్వారా సరైన నాయకుడిని ఎన్నుకోవచ్చునని తెలియజేశారు.కార్యక్రమంలో భాగంగా స్థానిక పెట్రోల్‌బంకు కూడలిలో మానవహారంగా ఏర్పడి ఓటరు నమోదు పై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రాఘవేంద్రరావు,ఎలక్షన్ సీనియర్ అసిస్టెంట్ అబ్దుల్ రహిమాన్,సీనియర్ అసిస్టెంట్ పుల్లయ్య,వీఆర్వోల సంఘం అధ్యక్షులు సురేంద్రనాథ్‌రెడ్డి,వీఆర్వోలు అబ్దుల్,ప్రసాద్,మహనంది, వంశీ,గోపాల్,మదార్,గంగన్న,సురేంద్ర,వెంకటరామయ్య,మద్దిలేటిస్వామి,ఈశ్వర్‌రెడ్డి,నాగేశ్వరరావు,అంబ్రేష్,ఉమామహేశ్వ,ఎస్వీడిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్,అధ్యాపకులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఆర్థికమంత్రికి శ్రీధర్‌బాబుకు అభినందనలు వెల్లువ



**కర్నూలు విద్య, డిసెంబరు 7, ప్రభాతవార్త:** బ్రహ్మణ సామాజిక వర్గం నుండి తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్‌లో ఆర్థిక మంత్రి గా డి శ్రీధర్‌బాబు ఎన్నికవడం పట్ల ఆంధ్ర ప్రదేశ్ బ్రహ్మణ సంక్షేమ సమాఖ్య తరుపున అధ్యక్షులు ఎన్ వెంకటరామరాజు అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పలువురు బ్రహ్మణ సంక్షేమ సమాఖ్య నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ మద్దిలేటిలక్ష్మినరసింహస్వామి ముక్కోటి ఏకాదశి ఉత్సవాల పై సమన్వయ సమావేశం



**బేతంచెర్ల,డిసెంబర్7,ప్రభాతవార్త:** ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్రమైన శ్రీ మద్దిలేటిలక్ష్మి నరసింహస్వామి దేవస్థానం నందు జరిగే ఉత్సవాల్లో అత్యంత ప్రాధాన్యత కలిగిన ముక్కోటి ఏకాదశి ఉత్సవాల పై తహసీల్దార్ నరేంద్రనాథ్‌రెడ్డి,ఇతర అధికారులు,ఈవో పాండురంగారెడ్డి, చైర్మన్ బి.సీతారామచంద్రుడులు గురువారం సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఉత్సవాలకు హాజరయ్యే భక్తులకు అవసరమైన అన్ని రకాల సదుపాయాలు,వసతుల కల్పనకు సమీక్ష నిర్వహించారు.స్వామివారి ఉత్సవాలకు చేరుకునేందుకు రవాణా సౌకర్యం,భక్తులకు వసతులు,శానిటేషన్,ఫైర్‌సేఫ్టీ,ఇతర అంశాల పై చర్చించడం జరిగింది.అలాగే ఈనెల 21 నుండి 23వ తేది వరకు ముక్కోటి ఏకాదశి ఉత్సవాలు జరగనున్నందంతో ఆలయ ప్రాంగణంలో ఎలాంటి జంతుబలులకు అవకాశంలేదని ఏదైనా కార్యక్రమం నిర్వహించుకోవాలనే భక్తులు వాయిదా వేసుకోవాలని వారు సూచించారు.ఈ సమావేశంలో ధర్మకర్తలు,ఎస్ఐ శివశంకర్ నాయక్,వైద్యులు పాల్గొన్నారు.

## గుడిలో చోరీ..

**:-దేవుడంటే భయంలేని తనం..దొంగతనం..:-హుండీ పగలగొట్టి భక్తుల కానుకలు అపహరణ..**



**కోసిగి, డిసెంబరు 7, ప్రభాతవార్త :** దేవుడంటే భయంలేని కొంత మంది దుండగులు దేవుడి సొమ్మును కూడా యధేచ్ఛగా కాజేస్తున్నారు.. పట్టపగలు సత్యమ్మవ్వ గుడికి చెందిన భక్తులు సమర్పించే కానుకల హుండీని కొందరు గుర్తు తెలియని వ్యక్తులు పగలగొట్టి అందులోని కానుకలను అపహరించారు.. ఈ సంఘటన కోసిగిలోని ప్రభుత్వ కార్యాలయాల సముదాయల సమీపంలో ఉండే సత్యమ్మవ్వ దేవి దేవాలయంలో గురువారం జరిగింది..కోసిగిలో మండల కార్యాలయాల సముదాయం వద్ద ఎల్ఎల్‌సి కాలువకు చెందిన అతిధి గృహం సమీపంలో కోసిగి పుర వాసులకు అత్యంత భక్తి సంపన్నురాలైన సత్యమ్మవ్వ దేవాలయం వెలిసింది.. ఈ దేవాలయం పక్కనే ఉన్న కొండ బిలంలో నిత్యం నీరు ఉబుకుతూ ఉండడంతో ఆ నీటిని తీసుకునేందుకు గ్రామ వాసులు బిందెలతో అక్కడే ఉంటారు.. నీరు తీసుకున్న తరువాత భక్తితో సత్యమ్మవ్వ దేవికి కానుకలను హుండీలలో వేసేవారు.. ఇలా ప్రతి రోజు భక్తులు తమకు తోచిన కానుకలతో పాటు ముడుపులు కూడా చెల్లించేవారు.. ఈ నేపథ్యంలో ఈ హుండిని పసికట్టిన కొంతమంది దుండగులు హుండీపై కన్నేసి హుండిని పగలగొట్టి అందులో పదివేల రూపాయలకు పైగ ఉంటున్న దేవత సొమ్మును తస్కరించుకుని వెళ్లారు.. రోజువారీ అమ్మవారికి సేవలు చేస్తున్న భక్తుడు బాలచంద్ర దొంగతనం జరిగిన విషయాన్ని తెలుసుకుని ఆవేదన వ్యక్తం చేసాడు.. అమ్మవారి హుండీని పగలగొట్టి దొంగతనం జరిగిన విషయాన్ని పోలీసులకు ఫిర్యాదు చేస్తున్నట్లు భక్తుడు తెలిపారు.. ఏది ఏమైన ఈ ప్రస్తుత కాలంలో దేవుడిపై నమ్మకం లేని వారే ఇలా దొంగతనం చేసి ఉంటారని అమ్మవారి భక్తులు అనుకుంటున్నారు..

## ఫైబర్ నెట్ స్థలాన్ని పరిశీలించిన జేసీ ఎన్.మౌర్య



**కర్నూలు, డిసెంబరు 07, ప్రభాతవార్త :** ఏపి ఫైబర్ నెట్ వారికి అవసరమైన భూమి కేటాయింపు కోసం అవసరమైన స్థలాన్ని జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య పరిశీలించారు. గురువారం కలెక్టరేట్ ఆవరణంలో భారత్ నెట్ ఫేజ్-ఎఎ ప్రాజెక్ట్ ఎక్విప్‌మెంట్ ఇన్‌స్టాలేషన్ కోసం భూమి కేటాయింపు షెల్టర్ స్థలం కోసం స్థలాన్ని జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య పరిశీలించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ భారత్ నెట్ ఫేజ్-ఎఎ ప్రాజెక్ట్ పరికరాలను భద్రపరుచుకోవడం కోసం సెంటు స్థలాన్ని కేటాయించాల్సి ఉందని, అయితే భవిష్యత్తులో వారి అవసరాలను దృష్టిలో ఉంచుకొని కలెక్టరేట్ ఆవరణంలో ఉన్న సర్వే నెం.896/బి, విస్తీర్ణంలో 1.50 సెంట్ల గుర్తించడం జరిగిందన్నారు. అదే విధంగా వారు కూడా సదరు స్థలాన్ని పరిశీలించుకొని వారి కార్యకలాపాలకు అనువైన రీతిలో కార్యాలయాన్ని నిర్మించుకొని సదరు సామగ్రిని భద్రపరచుకోవాలని జాయింట్ కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ వెంట కల్లూరు తహాశీల్దార్ రమేష్ బాబు తదితరులు ఉన్నారు.

## అభివృద్ధి సంక్షేమం జగనన్న పాలనతోనే సాధ్యం



**నంద్యాల క్రైం, డిసెంబరు 7, ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అభివృద్ధి సంక్షేమం జగనన్న పాలనతో సాధ్యమయిందని ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి అన్నారు. గురువారం 37వ వార్డులోని వార్డుకు పోదాం ఆవార్డు కౌన్సిలర్ నాగిని రవిశింగారెడ్డి అధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రాష్ట్రం ప్రగతిపథంలో ముందుకు నడుస్తుందని తెలిపారు. సచివాలయ పరిధిలోని అభివృద్ధి సంక్షేమ పథకాలను లబ్దిదారులకు ప్రత్యక్షంగా పారదర్శకంగా అందుతున్నాయని పేర్కొన్నారు. పథకాలు అందుతున్నాయా లేదా అని ప్రజలతో అడిగి తెలుసుకున్నారు. ఏ ప్రభుత్వం ప్రజలకు అందని సంక్షేమ పథకాలను వైసీపీ ప్రభుత్వంలో అని ్న ప్రాంతాలకు సమానంగా అందుతున్నాయన్నారు. నవరత్నాలను సచివాలయ వాలంటరీ వ్యవస్థ ద్వారా ప్రతి ఇంటికి చేరువ ఏవిధంగా ప్రణాళికను రూపొందించి మంచి జరగాలనే ఉద్దేశ్యంతో పాలన సాగిస్తున్నారని రానున్న ఎన్నికల్లో మళ్లి ముఖ్యమంత్రిని చేసేందుకు ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కమిషనరు రవిచంద్రారెడ్డి, మండల కన్వీనర్ డాల్‌మిల్ అమీర్, వైసీపీ నాయకులు విజేశ్వర్‌రెడ్డి, జయప్రకాష్‌రెడ్డి, వెంకటరెడ్డి, 36వ వార్డు కన్వీనరు పూర్ణమ్మ, రోహిత్‌రెడ్డి, అంజనేయులు, శ్రీరాములు, ఆలమూరు రవి, రాజు, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగుల హక్కుల పోరుబాట యాత్రకు సహకరించాలి



**ఆదోనిలీగల్, డిసెంబర్07, ప్రభాతవార్త;** వికలాంగుల హక్కుల పోరుబాట యాత్రకు సహకరించాలని, వికలాంగుల హక్కులను ప్రభుత్వం నెరవేర్చాలని అమ్మ వికలాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు కమతం వెంకటేష్, జిల్లా అధ్యక్షులు కె.ఈరన్న, జిల్లా వికలాంగుల హక్కుల పోరాట సమితి (వీహెచ్‌పీఎస్) అధ్యక్షుడు బి.సి.నాగరాజు అన్నారు. మేరకు గురువారం వారు ఆదోని పట్టణంలో విలేకరులతో మాట్లాడారు. వికలాంగులకు ఈ ప్రభుత్వం రూ.6 వేలు పింఛన్ పెంచాలని, వికలాంగుల బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ చేయాలని, వికలాంగుల 4 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని, వికలాంగులకు ఇంటి స్థలాలు ఇచ్చి ఇల్లు నిర్మించి ఇవ్వాలని, అలాగే వికలాంగులహక్కులను, చట్టాలను, రాయితీ రిజర్వేషన్ల సాధన కోసం డిసెంబర్ నెల 8వ తేదీ నుంచి 11వ తేదీ వరకు ఆదోని డివిజన్ నుంచి వయా ఎమ్మిగనూరు, గొనెగండ్ల, కోడుమూరు మీదుగా నాలుగు రోజులపాటు 100 కి.మీ. వికలాంగుల హక్కుల పోరుబాట యాత్రను కొనసాగిస్తున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగా టీడీపీ ఇన్‌చార్జి కె.మీనాక్షినాయుడు తదితర వివిధ ప్రజా సంఘాల నాయకులను, కలిసి వికలాంగుల హక్కుల పోరాట యాత్రకు మద్దతును తెలపాలని కోరారు అందరికీ ఆహ్వాన పత్రికలు అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుధాకర్, బ్యాంకు నరసింహులు తదితరులు పాల్గొన్నారు.